Regd No. M. 3319

103041

To Let

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ [illegible] నంచిక ౯౪

స్వభాను కార్తిక బ. ౧౦ ౧౯౪౩ 3వ సోమవారము ● సంచిక ౫౪

ఇటలీ రంగములో మిత్రమండలి వెనకిపట్టు

ఇటలీరంగములో జర్మనులతో పోరాడుచున్న అమెరికన్ ఎనిమిదవ సైన్యదళాలను జర్మనులు మహాక్రోధముతో ప్రతిఘటించుచున్నారు. ఇటలీలో ఇప్పుడు గొప్పవర్షాలు కురియుచున్నవి. చలి చాలా ఎక్కువ. దేశము రాళ్ళమయము. రోమ నగరము ఇంకా చాలా దూరములో నున్నది. ఈ పరిస్థితులలో మిత్రమండలి సైన్యాలు ఎదురొడ్డుచున్నవి. ఈ కారణమువల్లనే అమెరికా సైన్యాలు ఇటలీరంగములో కొన్ని వెనకకు తగ్గినవి, రావలసిన ఆసన్నములో నిలచినవి. రష్యా నుండి వచ్చిన విజయ వార్తలను బాగా అనుభవ పెట్టుచున్నారు. ఇటలీలో చాలాచోట్ల గ్రామాలను, స్థలాలను అన్నిటిని దోచి చెడిపి జర్మనులు వెనకకు పోవుచున్నారు. రష్యారంగములో నిలబడిన రష్యా శూరులవల్లను ప్రతిఘటన పృథ్వినుండు స్థలమునంతయు ఆక్రమించుకొన్నది. అయినను పోలెండు సరిహద్దును చేరుటకు రష్యాసైన్యాలు ఇంకా అనేక మైళ్ళు గెలువవలసి యుండును.

అమెరికా విమానదళాలు నార్వేలో అనేక దాడులు చేసినవి.

లెబనాన్ తీర్మానము

సిరియాను ఫ్రెంచివారు ఆక్రమించుకొనియుండిరి. దానిని బ్రిటిషుసైన్యాలు ఆక్రమించుకొన్నవి. నాడు దానికి స్వాతంత్ర్యవరమును ప్రసాదించిరి. ఇప్పుడు కాలము అనుకూలమైనదని ఫ్రెంచి సామ్రాజ్యవాదియైన డిగాల్ మరల ఫ్రెంచిసామ్రాజ్యాన్ని ఏర్పరుప చిత్తగించినాడు. జర్మనుల చేతిలో ఓడిపోయిన ఫ్రెంచివారు సిరియా లెబనానులోని మంత్రులను జైలులో వేసినారు. అక్కడ అల్లరులు తప్పవు. వాటిని బాగా అణచివేయుచున్నారు. టర్కీని యుద్ధములోనికి లాగే నాటికి ప్రయత్నములు జరుగుచున్నట్లు కానవచ్చుచున్నవి. టర్కీ యుద్ధములో చేరనున్నట్లు కొన్ని రేడియోలు ఇంగ్లీషువారికి ఇవ్వదలచినట్లు తెలియుచున్నది.

మధ్యధరాసముద్రములో శత్రువులతో మిత్రమండలి యుద్ధము ఆక్రమించుకొని యుండిరి. ఆచట వైజర్మనులు కొన్నదినాలు తీవ్రముగా పోరాడిరి విమానాలతో బాంబులు వేసిరి. ఇంగ్లీషుసైన్యము బాగా శౌర్యము చూపించెను. కాని విధాయకములేక అద్వితీయము జర్మనులకే వశమై వచ్చెను. అప్రధానమగు ఈ దీవుల ఆక్రమణ యుద్ధములో ముఖ్యమైనది కాదు. దానివల్ల మిత్రమండలి యుద్ధముపై ప్రతికూలము కాదు అని ప్రకటించినారు.

ఇంతలో ఫ్రాన్సులోని కెప్టెన్ ... బాంబులు వేయుచున్నాము జాగ్రత్త అని ఫ్రెంచివారు అను మిత్రమండలివారు సందేశమంపినారు.

రష్యారంగములో కొరోస్టెన్ మరియు రెచిట్సా స్థలములనుండి జర్మనులను పారద్రోలి మేము ఆక్రమించుకొన్నామని రష్యావారు ప్రకటించినారు. జర్మనులు చాలా తీవ్రముగా ప్రతిఘటించుచున్నారనియు ప్రకటించినారు.

ఆదర్శ వివాహము

సుప్రసిద్ధ సికింద్రాబాదు వైశ్యప్రముఖులగు శ్రీ ఉప్పల గౌరీశంకరుగారి జ్యేష్ఠపుత్రునకును, గుంటూరువాస్తవ్యులగు శ్రీ కంచెర్ల వెంకటరత్నముగారి జ్యేష్ఠపుత్రికకును గుంటూరుపురమున స్వయంవరవివాహము యీనెలలో అత్యంత వైభవముగా జరిగెను. ఇట్టి స్వయంవర వివాహము వైశ్యులయందు జరుగుట చే వీరు అనేకులకు మార్గదర్శకులై ప్రశంసాపాత్రులైరి. ఈవివాహ సందర్భమున వరకన్యలకు బహుమానములను వరకన్యలకు గాని, కన్యాశుల్కముగాని పొందకుండ యిచ్చి కట్నముల కాలమునకు స్వస్తి చెప్పిరి.

సుమారు నాలుగువందలకు, వివిధసంస్థలకు చెందిన సికింద్రాబాదు పురవాస్తవ్యులు, వివాహమునకు విచ్చేసిరి. కార్యక్రమము శాస్త్రసమ్మతమై వేదోక్తముగాను, అత్యద్భుతముగాను, సర్వజనానురంజకముగాను, జరిగినది. వివాహ సందర్భమున ఆంధ్రదేశ విద్వాంసులు, గాయకులు, నటకులు, వివిధ కళానిపుణులు స్త్రీపురుషసహితముగా వివిధ ప్రాంతములనుండి విచ్చేసి, కార్యక్రమమున పాల్గొని తమతమ నిపుణత్వము ప్రదర్శించిరి. వేదకాల కల్యాణాచార్యులు జరిపించిన వచనములతో వివాహము ... లేదు.

వివాహసందర్భమున యీయుభయులును వివిధ సంస్థలకు యధాశక్తి విరాళములొసగి ధన్యులైరి. సర్వజనాశీర్వాదములకు పాత్రులయిరి. ఈవివాహము నవనాగరిక వైశ్యప్రముఖులకు నాదర్శప్రాయమై యుండగలదు.

శ్రీదయామయుడగు పరమేశ్వరుడు యీ యువదంపతులకును, వారి కుటుంబములకును ఆయురారోగ్యైశ్వర్యములనిచ్చి బ్రోచుగాక యని ప్రార్థించుచున్నాను.

యస్. శ్యామరావు

సన్మానసభ

సికింద్రాబాదు ౧౯ నవంబరు ౧౯౪౩ శుక్రవారం సాయంకాలము ౫–౩౦గం లకు శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయమున బ్రహ్మశ్రీ వఝ్ఝారి సూర్యనారాయణరావు బి. ఏ. ఎం. ఎల్. గారి అధ్యక్షతన సభజరిపి, విద్యార్థులగు బ్రహ్మశ్రీ ... నాధశాస్త్రి ఎం. ఏ. గారిని మరియు సాహిత్యభూషణ కురిపల్లి శంకరయ్యగారిని పుష్పహారములతో శిష్యులు మిత్రులతో సాహిత్యపరిషత్తువారు సన్మానించిరి.

పలువురు పండితులు వీరి సారస్వతసేవను మెచ్చుకొనుచు పద్యాకానుకలర్పించిరి. స్థానిక పండితులను, ప్రముఖులను ... విద్వత్ ... సభ జయప్రదముగా జరిగెను.

మృత్యుదేవత నోముల పంట

బెంగాలులోని అకటీచావులు

బెంగాలులోని అకటిచావులు తగ్గలేదు. పైగా వృద్ధిపొందుచున్నవి. గతవారము ఢిల్లీ శాసనసభలో అన్ని పార్టీలవారునూ ఈ ఘోరానికి పూర్తిగా కేంద్రప్రభుత్వమే బాధ్యత వహించును అని తీవ్రముగా ఖండించిరి. ఆహారసమస్య విషయములో కోతిచేష్టలను ప్రభుత్వమువారు చేయుచున్నారనియు ఇందువలన సగ ... బెంగాలు నాశనమౌచున్నదనియు దేశముఖుగారు విమర్శించిరి. సర్ జేమ్సుఅనే ఇంగ్లీషుసభ్యుడు కూడా సైన్యానికిగాను తిండిధాన్యము చాలావ్యర్థము చేయబడుచున్నదని ఖండించెను. ప్రజల సహాయమునకు ఆటంకాలు కలిగించుట ఏమి న్యాయమయ్యా అని రేణుకారాయిగారు గర్జించిరి. ప్రభుత్వసభ్యులు మా ప్రభుత్వ ఇబ్బందులను గమనించండి అని పరిపరివిధాల ప్రభుత్వాన్ని సమర్థించిరి.

గతసోమవారము కలకత్తా నగరములో ౮౩ మంది తిండిలేక చచ్చిరి.

శాసనసభ చర్చలో సర్దార్ సంతుసింగు అనువారు బెంగాలుకు గోధుమలు పంపుటలో కేంద్రప్రభుత్వము ౧కోటిరూపాయల లాభము సంపాదించినదనియు బెంగాలు ప్రభుత్వముకూడా పైలాభాలను తీసుకొన్నదనియు నిందించెను.

బెంగాలు ఘోరపరిస్థితిని రష్యావారు వ్యాఖ్యానించిరి. ఇంతలో బియ్యం రాసులను పంపుతామని ఆస్ట్రేలియా ప్రభుత్వమున్నది. నవంబరు ఆరునుండి ౧౨ దినాలలో ౧౧౧౧ శవములను కలకత్తాలో చూపించినారు.

ఆయుర్వేద ధర్మ చికిత్సాలయమునకు లక్ష రూపాయల విరాళము

బెంగుళూరునందు ఆయుర్వేద వైద్యములపై [illegible] వ్యాధులయందు ఉచితముగ చికిత్స చేయుటకు ఆయుర్వేద ధర్మ చికిత్సాలయమును నిర్మించవలసినదిగా శ్రీ ... రావుగారు, ఒక లక్షరూపాయల భూరి విరాళము నొసంగినారు. ఈ త్యాగశీలునకు మైసూరు ప్రభుత్వమువారు "ధర్మప్రకాశక" అను బిరుదము నొసంగి గౌరవించినారు.

నిదానంచేస్తేనే పెన్నిధానం!

నవాబు నిజాంగారు స్థానిక ఉస్మానియా కాలేజీ సభలో ఒక హితబోధ చేసినారు. గతవారము మహారాజు ఉస్మానియా విద్యాపీఠం విద్యార్థులు చేసిన అల్లరులనుగూర్చి శ్రీవారు హితబోధ యిట్లుచేసినారు.

ఇప్పుడు ప్రపంచములో తీవ్రమైన మార్పులు జరుగుచున్నందున జనులు నేర్పుతో మెలగవలెను. ఏదైనా కోరుటకు నియమముతో ఆచరించితే దానికి మంచి ప్రతిఫలము లభించును. నియమోల్లంఘనమైతే పాలైనవుదురు. ప్రభుత్వమువారు సర్కారీకమిషనును ఏర్పాటుచేసి విచారణచేయుదురు. ఇకముందిట్టివి జరుగకుండా ఆలోచనలు చేయుదురు. ఇట్టిసంఘాన్ని ప్రతిఘటించగూడదు. మొండిపట్టు పట్టుట తప్పు. ఏదైనపని చేసినా అది పవిత్రమైనదిగా నుండవలెను. అయినదేమో అయినది. దానికి ప్రాయశ్చిత్తము పెట్టుకొనుటకు వ్యవధి కలదు. లేకపోతే స్వయంకృతాపరాధానికి నిష్కృతిలేదు.

ఈనిద్యాపీఠము అప్పనిద్యాకేంద్రమైనది. అందుచేత విద్యార్థులు మా హితబోధను వినవలెను.

గవర్నరు పర్యటన

నిజాం గవర్నరు అగు ... ఒకతరి ... వెళ్ళినప్పుడు ఆయనను ... రూపాయలతో ... అనే వారు ... చేసినారు. ... అయినది. ... వారికిని ... వించబడినది.

కల్లుకు మళ్లీసెలవు!

మద్రాసు రాజధానిలో సేలంమున్నగు నాలుగు జిల్లాలలో కాంగ్రెసు ప్రభుత్వకాలమున మద్యనిషేధం అమలులో నుండెను. ఇప్పుడు నాస్తిలో ఉంచినందుకు ప్రజలు యధేచ్ఛగా ఇష్టమువచ్చినంత త్రాగుటకు గవర్నరు ప్రభుత్వమువారు సెలవుపెట్టినారు.

గడ్డిగింజలుతింటావా లేదా?

చాందపూరులో తిండికొరత ఏర్పాటుచేసినారు. కొరతచేరినట్టి తెచ్చినవారు సుమారు నాలవ వంతు గడ్డిగింజలనుకూడా కొనవలెను, లేకపోతే వారికి తిండిగింజలు అమ్మరు. చాలామంది పస్తుఉంటాము కాని గడ్డిగింజలు తిని రోగాలు తెచ్చుకొని చచ్చేదాని కిష్టపడమని తిండిచిట్టీలను వాపసుతీసుకొనిపోయినారు.

గృహహ రాజ్

గృహమేజకులకు, వర్తకులకు మంచిగిరాకి త్వరపడుడు! ఈసమయమును చేతినుండి జారనివ్వకుడు,

జిల్లానల్లగొండ తాలూకా సూర్యాపేటలో [౯౮౬] నెంబరుగలఇల్లు (పేటకు తెలియబడి సూర్యాపేటకు కిరాయకు నెలకు రూ ౧౨౫॥ ఇవ్వబడియున్నది) ఈ ౧౯౪౩ సంవత్సరము కార్తిక బ. ౧౫ శనివారము సాయంత్రము గం. ౬ వెండీ హరాజుచేయబడును. కావున సర్వగృహమేజకులు సకాలమునకుపై గృహముపై వచ్చి తమపాట హరాజులో ఇవ్వగలరు. ఆ పాటను ... హరాజుకులో తమపాట మొక్క ... ద్రవ్యముబయాన పూర్వకముగా నాకు ఇవ్వవలయును. గృహము ... భారించవలయును. ... కట్టడము, ... చేదబావి, మొత్తము ... గలది. పైఇల్లును చూడగోరువారు ప్రతిరోజు మొదటి సాయంత్రము గం. ౯నుండి గం. ౬వరకు చూడవచ్చును.

ఇట్లు
టి. వై. లక్ష్మీనరసయ్య.
లేక యాదగిరి గృహయజమాని,

గోలకొండ పత్రిక

స్వభాను సంవ॥ కార్తిక బ॥ ౧౦ సోమవారము

"విద్యామహాసభ" తీర్మానములు

గత సంచికయందు, మేము, హైదరాబాదు విద్యామహాసభయను సంస్థయొక్క నిజామాబాదు సమావేశమున చదువబడిన అధ్యక్షోపన్యాసమును గురించి మా యభిప్రాయముల దెలిపి యుంటిమి. ఈవ్యాసమున నాసమావేశమునందు అంగీకరింపబడిన తీర్మానములను గురించి విచారింతము.

ఈ సమావేశమున చర్చించబడిన తీర్మానములు మొత్తము సంఖ్య ౧౫. ఇవి యన్నియు, ఎట్టి యభిప్రాయ భేదములును లేకుండ ఏకగ్రీవముగా నంగీకరింపబడినట్లు కానవచ్చు చున్నది. మొకటి సమావేశము లందును సాధారణముగా నిట్లే జరుగుచుండినది.

తీర్మానముల విషయములు సంగ్రహముగ నీ క్రింద పొందుపరచు చున్నాము:—

౧. ప్రభుభక్తి ప్రకటనము.

౨. ఇరవై లక్షల రూపాయలు ఇప్పటి బడ్జెటులో విద్యావ్యయముకై అధికముగా ప్రత్యేకించ బడినందునకు కృతజ్ఞత.

౩. నీతివర్తనమునకు భంగకరములగు ఫిల్ములను బాలబాలికలు చూడకుండ ప్రభుత్వమువారు నిర్బంధములు కల్పించ దలచుచున్నందునకు కృతజ్ఞత. త్వరగా శాసనము నిర్మించ ప్రార్థన.

౪. పారిశ్రామిక పాఠశాలలను ప్రభుత్వమువారి ఉద్దిష్టవిధానము ప్రకారము స్థాపించవలయునను కోరిక.

౫. వ్యవసాయ ప్రారంభపాఠశాలలను వెంటనే స్థాపించుట కొరకును, వ్యవసాయ కళాశాలను నెలకొల్పుటకును ప్రార్థన. ప్రభుత్వ పాఠశాలలలోనే వ్యవసాయ పాఠశాలలను స్థాపించుట మంచిదని సూచన.

౬. పేదవిద్యార్థి, విద్యార్థినుల బడి జీతములు ఎక్కువగా మాఫు చేయవలయునను సూచన

౭. ఖుష్నవీసి (దస్తూరి పొంకముగా వ్రాయుట) వ్రాతసంబంధమైన చిత్రలేఖనము (కితాబీనక్కాషీ?) నేర్ప వలయునను ప్రార్థన.

౮. పాఠశాలలలో గోషా బాలికల [illegible] వాహనములు అధికముగా ఏర్పాటు కావలయునను సూచన. ఈకార్యముకై పెద్దమనుష్యుల ఒక కమిటీని స్థాపించగోరుట.

౯. దేశములోని గనుల పరిశోధించుటకై భూగర్భశాస్త్రపు సర్వే జరిపించుట; ఆ తరువాత ఖనిజశాస్త్రమును నేర్పు పాఠశాలల స్థాపించుట అవసరము.

౧౦. పశు వైద్యమును, ఆరోగ్యమును బోధించు పాఠశాలల స్థాపనము.

౧౧. చీనాపాత్రముల పరిశ్రమలను నేర్పుట.

౧౨. నౌకాశాస్త్రము నేర్పుట.

౧౩. మహబూబియా గరల్సుస్కూలులో కేంబ్రిడ్జి పరీక్షలకై విద్యార్థినుల సిద్ధముచేయుట సరికాదు, దేశము యొక్క అవసరములకు తగిన పాఠ్యక్రమము ఉండవలయుననుట.

౧౪. ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలు సం॥కు రెండుసార్లు జరుపవలెనను సూచన.

౧౫. పెద్దపెద్ద కార్ఖానా (కర్మాగారము)ల సమీపమున ఆదర్శప్రాథమిక పాఠశాలల స్థాపనము,

తీర్మానములు పనికిరానివికావు; మంచివే. అయినను, వీనిని సిద్ధపరచుటలో దేశముయొక్క ముఖ్యావసరములను విశాలభావముతోను, విమర్శనాపూర్వకముగను ఆలోచించినట్లు మాకు స్ఫురించుటలేదని చెప్పవలసి వచ్చినందుకు చింతిల్లుచున్నాము.

మహాసభలలో అధ్యక్షులవారి యుపన్యాసములోని ప్రధానవిషయములనుబట్టి తీర్మానములు సిద్ధమగు చుండుట సాధారణమైన సంప్రదాయము. మహాసభయందు చదువబడిన అధ్యక్షోపన్యాసమున జనసామాన్యము యొక్క విద్య—ముఖ్యముగా గ్రామీణులకొరకున్న ప్రాథమిక పాఠశాలల విద్యావిధానము— కొంత తీవ్రముగా చర్చించబడినది. ఇదికాక నిర్బంధప్రారంభవిద్యయొక్క అవసరమును అధ్యక్షులవారు ఖండితముగా ధ్రువపరచియుండిరి. అట్టిస్థితిలో ఈవిషయములను గురించిన తీర్మానములు తప్పక మహాసభలో పెట్టబడవలసి యుండెను. అధ్యక్షోపన్యాసమున వయోజనవిద్యను గురించికూడ ఒత్తి చెప్పబడి యుండెను. దేశమునందు అక్షరజ్ఞానుల సంఖ్య నూటికి ఏడుమాత్రమే యుండుట లోపమని వారి యుపన్యాసములో వక్కాణింపబడెను. ఇదిగాక తీర్మానములతో సంబంధములేనట్టి యొక విడియుపన్యాసము, మౌల్వీసయ్యద్ మహమ్మదు అజం సా॥ నాజమెలీ తాలీమాతు (విద్యాశాఖాధ్యక్షులు) గారు చేసియుండిరనియు, అది చాలా ప్రబోధకరముగానుండెననియు, పత్రికలలో వచ్చినది. దానిలో మనరాజ్యపు నిరక్షరతనుగురించి విచారము తెలుపబడియుండెనని వినికిడి. ఇట్టిస్థితిలో మన నిరక్షరతను నిర్మూలింపచేయుటకు తగిన సాధనోపాయములాలోచించి తీర్మానించుట అత్యావసరముగానుండెను. కాని గొప్పగొప్ప అధికారులు, విద్యాధికులుకూడి జరిపిన ఈ మహాసభయందట్టి ముఖ్యవిషయమును గురించిన తీర్మానము వచ్చియుండలేదు.

"విద్యామహాసభ" యొక్క చర్యలను తీవ్రముగా విమర్శించుచు స్థానిక దినపత్రిక "పయామ్" యొక్క సంపాదక వహాశయులు వ్రాసిన ఈ క్రింది వాక్యములు సమంజసములుకావని ఎవ్వరనగలరు?

"చదువునేర్చిన సామాన్య జనుల సంఖ్య నూటికి (౩) కు బదులు (౫) అయినను, (౬) కు మించి (౭) అయినను, [౭] నుండి వృద్ధిగాంచి నూటికి (౨౦) అయినను ఏపాటికి అంతమాత్రమున దేశముయొక్క విద్యాహీనత తగినవిధమున రూపుమాయజాలదు. ఎంతవరకు జనసంఖ్యలోని అత్యధికభాగము వారు సాక్షరులు కారో, ఎంతవరకు, జనసామాన్యముయొక్క హృదయసీమలో విద్యాసక్తియు, వృద్ధిమార్గము నవలంబించ వలయునను గాఢవాంఛయు ఉదయించదో అంతవరకును వ్యాధి అంతరించదు."

కనుక ప్రధానవిషయము — ముఖ్యాతి ముఖ్యమైనది — ఈ మహాసభవారి దృష్టిని ఇంకను ఆకర్షించినట్లు కానరాదు.

ఈసందర్భమున ఈ సంస్థ (అంజుమనెతరక్కీ తాలీం) వారికి మేము ఒక సూచనచేయుట అవసరముగా భావించుచున్నాము. ఇట్టి సూచన ఇంతకు పూర్వము ఒకస్థానిక దినపత్రిక వలనకూడ కొన్ని సంవత్సరముల క్రింద చేయబడి యుండినట్లు మాకు జ్ఞాపకము. అదేదన;- పేదవిద్యార్థులకు వీరు విద్యార్థివేతనములు శక్తికొలది ప్రతిసంవత్సరము ఇచ్చుచుండుట చాలమంచిపని. ఆపనియే వీరు ఇతోధికముగా, ఇప్పుడు చేయుచున్నట్లే జాతి, మతభేదములతో పనిలేక, దేశీయవిద్యార్థి విద్యార్థినులకు అందరికొరకు చేయుచు అపారమగు నిర్మాణ కార్యక్రమము సాగించవచ్చును. యువజనవిద్యను దేశమందంతటను వ్యాపింపజేసి నిరక్షరతను నిర్మూలించుటలో కొంతవరకు — కాదు చాలవరకు—జయముకాంచవచ్చును. అది ఉత్కృష్టమగు ప్రజాసేవ. కాని, విద్యావిషయములందు ప్రజాభిప్రాయమును ఏక ముఖముగా తెచ్చు కృషి వీరు నిర్వహించజాలరని మానమ్మకము. అందునకు కారణములు కొన్నికలవు. ప్రధానమైనదేమనగా, వీరి సంస్థకుచందాదారులగువారే వీరిమహాసభకు ప్రతినిధులుగా నుందురు. అట్టివారిలో ఎక్కువమంది సర్కారీ ఉద్యోగస్థులని వినుచున్నాము. సంస్థయొక్క కార్యనిర్వాహక సభ్యులలో విద్యాధికులు పలువురున్నారనుమాట నిజమే కాని వారిలోను ప్రభుత్వము వారి విద్యాశాఖ అధికారులు, విశ్రాంతిపొంది వజీఫాతో నున్నవారు ఎక్కువగాగలరు. దేశీయులలోని అధిక సంఖ్యాకులకు చెందిన విద్యాధికులు, సేవాపరాయణులు, స్వతంత్రభావప్రేరితులు వీరి సమావేశములందు పాల్గొను ఉత్సాహము లేకయున్నారు. అట్టివారికి వీరి వేదికపైన స్థానములభించుటకును విద్యాసమస్యలు నిష్పాక్షికముగా చర్చించుటకును అవకాశములు వీరి నియమావళి ప్రకారము దొరకజాలవని మాయనుమానము- వీరి సమావేశముల యధ్యక్షత ప్రభుత్వవిద్యాశాఖయొక్క కార్యదర్శులే రెండుమారులు వహించియుండుట మాకు జ్ఞాపకమున్నది. విద్యాశాఖయొక్క అధ్యక్షులు (నాజములు) ఉపాధ్యక్షులు (నాయబునాజములు) పరిశ్రాధికారులు సభాచర్యలలో పాల్గొనియుండుట మేము ఎరుగుదుము. ఇట్టివారు విద్యాసమస్యలనుగురించి ప్రభుత్వమువారి పాలసీకి విరుద్ధముగా చర్చించగోరినను, అట్లుచేయుట సాధ్యముకాజాలదు. ఇట్టి పనిని అధికారేతరులగువారే బాగుగా నిర్వహించగలరు. ప్రభుత్వాధికారులగువారు చేసిన నిర్ణయములు జనాభిప్రాయములని తోపజేయుట న్యాయము కూడకాదు. ఈయంశమును సూక్ష్మముగా నాలోచించవలయునని సంస్థయొక్క కార్యకర్తలకు సద్భావముతో సూచించుచు ముగించుచున్నాము.

"ధాన్యం ధర తగ్గించితీరుతాము"

ఉస్మానాబాదులో గౌ॥ క్రిష్ణా గారు ఉపన్యసించుచు ఇట్లుమాట్లాడిరి —

ఈజిల్లానుండి యుద్ధసహాయం అమ్మితంగా జరిగింది. సైనికులక్రిందకూడా బలేశా గాజరిగింది. సర్కారీసౌకర్యకు వ్యగ్రతలు ధాన్యంధరలు హెచ్చినందున చాలాయిబ్బందికలిగింది. హైద్రాబాదునగరములో రూపాయికి సేర్లచొప్పున అమ్మేటట్లు చేసితీరుతాము. బ్రిటిష్ఇండియాలో కూడా ధరలు తగ్గించేయేర్పాట్లు చేయుటకై వారిని కోరినాము; లేకుంటే సరిహద్దుపొడుగునా దొంగతనంగా ధాన్యం దాటింతురు. ధాన్యంధర తగ్గించితే తక్కిన వస్తువుల ధర రెండుకు తగ్గించరని బ్రిటిష్ఇండియాలో జనులు ఆక్షేపించిరి. అందుపై సరకల నిలువపెట్టుకూడదని ఎక్కువ లాభాలు పొందగూడదని ఒక ఫర్మాను అక్కడ జారీ అయ్యెను. అదేవిధముగా ఈ రాష్ట్రముకూడా చేయుచున్నాము. ఈ సంవత్సరం రైతులనుండి ధాన్యంతీసుకొంటున్నాము. ఇటీవలి ఆజ్ఞప్రకారం రైతులవద్ద ధాన్యమును కంట్రోలు రేట్లప్రకారం కొనినాము. మనకెక్కువఅయిన ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతిచేస్తాము.

* *

పల్లెటూరిప్రజల సౌకర్యార్థమై హైద్రాబాదు ప్రభుత్వమువారు పాత అర్ధణా, పాత పైసలు సర్కారీఖజానాకంపి కొత్తరకపు పైసలు తీసుకొనుటకుగాను ౧౫ డిసెంబరు వరకు గడువును హెచ్చించినారు.

* *

హైద్రాబాదు ఆర్ట్సుక్రాఫ్టు స్కూలువారు ఏర్పాటు చేసిన కళాప్రదర్శనమును ప్రిన్సు మొజ్జంజాబహద్దరుగారు గతనవంబరు ౧౫తేదిని ప్రారంభోత్సవము చేసిరి. న. మెహిదీయార్జ గుబహద్దరుగారు వారికి స్వాగతమిచ్చిరి, ప్రిన్సుగారు ౧౯౩౯లో స్థాపితమైన పైపాఠశాలను ప్రశంసించిరి, ప్రదర్శనములో చిత్రములు, మట్టిపనులు, రంగుపనులు ప్రదర్శించిరి.

* *

౩౦,౦౦౦రూ॥ తో శేడీ హైదరీ స్మారకముగా కట్టిన శిశువు, రక్షశాల భవనమునకు హైద్రాబాదు నగరములో పురానాపుల్ వద్ద నవంబరు ౨౦ తేదిని శ్రీలిరాకు యువరాణిగారు ప్రారంభోత్సవము జరుపుచున్నారు.

* *

హైద్రాబాదు వ్యాపారపు వలివారు సర్ పురుషోత్తమదాసు థాకురుదాసుగారిని ఆహ్వానించి పిలిపించిరి. వారిసాంవత్సరిక పుటములో నవాబ్ సాహెబ్ ఛత్తారీ బహద్దరుగారు పాల్గొని యిట్లు మాట్లాడిరి.

"హైద్రాబాదురాష్ట్రములో పంటలుయితరప్రాంతాలపంటలకంటే తక్కువగా పండుతవి. అచ్చట ఒక ఎకరములో ఎంతపండునో అందు మూడవభాగమే యిచ్చట పండును. ఈలోపాన్ని తొలగించుటకై ప్రయత్నించుచున్నాము. ఈ సంవత్సరం కొత్తపన్నులు వేసినాము. యుద్ధం ఖర్చులు పెరిగిపోయినందున అట్లు చేయక తప్పదయ్యెను. యుద్ధానంతరము చాలాచాలా పరిశ్రమలు స్థాపించుటకై ఆలోచనలు చేయుచున్నవి"

* *

సజ్జల హుకుం

హైదరాబాదు ప్రభుత్వమువారు ప్రతి జిల్లా తాలూక్దారులు తమజిల్లాలోని తాలూకాలకు నిర్ణయించి ఆ తాలూకాలోని రైతులు సజ్జలను హై. శకుర్రియత్ కార్పొరేషనుకుతప్ప యితరులకెవ్వరికిన్ని అమ్మకూడదని ఆజ్ఞాపించగలరని శాసించినారు. ధరను ఒక అధికారి నిర్ణయించును. ఆతనినిర్ణయం ప్రకారం ధరలీయ్యబడును. ఎవ్వరికైన సజ్జలుకొనుటకు పెఱ్మిటు కావలిస్తే తాలూక్దారుకు ఇచ్చుటకు అధికారమున్నది. ఈయాజ్ఞ విరుద్ధముగా వర్తించినవారికి శిక్ష విధించబడును.

ఎద్దులకు మారు ఆడువారు

హిందూదేశములో దినదినం ఎద్దులు కరువైపోతున్నట్లున్నది. హిస్సారుజిల్లాలో పశువులు కరువై ధరలు చాలా పెరిగిపోయినందున ఎద్దులకు మారుగా ఆడువారిని నాగండ్లకు గుంటకలకు కట్టి సేద్యము చేయుచున్నారట.

వైరా ప్రాజెక్టు

(ఓ.వి) ౧౨-౧౧-౪౮.

ఈసంవత్సరం నారుమళ్ళకి నీరువదలినది. అరుద్రాను ౧౦ తరువాత, అప్పుడు చెరువులో షుమారు ౧౦అడుగుల నీరున్నది. కాని నారుపెరిగినవారికి నాటు వేసుకొనుటకు ఆపాశివారు ఆర్డరివ్వరు. కొంతకాలం యీవిధంగా గడచినది. తరువాత రైతులున్న పొలములో ౩వవంతు నాటు పెట్టుకొన్నారు. ఆరకంగా మరికొన్ని దినములు గడచినది. నాటుపెట్టినపొలానికి మొదరుటనుండి వంతులు ప్రారంభము. చావకుండా బ్రతుకకుండా అన్నాను దవరకు దయతో తరి తేర్చారు ఆపాశివారు, అప్పటినుండి వంతులు లేవు. నీరు కావలసినవారికి బాగుగ వదిలారు. షుమారిప్పుడు చెరువులో ౯అడుగుల నీరున్నది. కాని యీసంవత్సరం మొత్తంమీదచూస్తే పైరు తెలివితేటలలో లేదు. అనేక జబ్బులు వ్యాపించినవి. అన్నిటికి కారణం వంతులేనని వేరే చెప్ప నక్కరలేదు. పైగా మూగేనక్కపై కాటికాడు పడినటుల పశువులకేమ చనిపోవుచున్నవి. ముఖ్యంగాపాడిచే పాలపశువులు చనిపోవుచున్నవి.

ఈసంవత్సరం ప్రాజెక్టుక్రింద తరీయైన పొలం షుమారు ౫ వేలుంటుంది. రెండు కార్లుగా వేశారు, మొట్టమొదట నాటువేసినదిమాల్గువేలుంటుంది. ఆపైరు ఒకమాదిరిగావున్నది. మిగతాపొలంచాలవరకు తలకొట్టులాఅగును.

ఒక నెంబరుగోల్ కొంతనాటుపెట్టి మిగతా పొలంనాటువేయకుండా వుంచబడింది, సర్కారీవారు మొదట రైతుకున్న పొలములో ౩వ వంతు నాటుపెట్టుకోవలెనని, అంతకుమించి యెవరైనా పొలందున్ని దమ్ము చేసుకుంటూవుంటే అధికార్లు నాగళ్ళుపూడదీశారు. ఇటువంటిపొలానికి నెంబరు నింబానుకి రకంఅంటకట్టుకొనవిధంతి గావున్నది. రైతులు భయపడుచున్నారు. ఖుష్కీపైరుదేకైన వేయుటకుప్రక్కన, పైననీరుండుటవలన వీలుకాలేపోయెను. వరదవమ్మకేసి యిపుడు చెరువులో నీరున్నదని ధైర్యము చేసినాటు పెట్టుదామా పెండటకేసినను తెలివిగాలేవు పైరు. అందువలన యిపుడు వేసినాలాభంలేదని నిశ్చయించుకొని యేపైరు వేయకుండా కొందరి రైతులపొలం వృథాగావున్నది. గనుక సర్కారీవారు యీవిషయమును గురించి విచారించగలందులకు ప్రార్థన

హిందుస్థానసేవకాటక శాచిగూడ

(స్వ.వి.) ౧౧-౧౦-౪౮ ఫ

౧౧-౧౦-౪౮ ఫ. సోమవారమురోజు సాయంకాలము ౬గంటలకు శ్రీ పాండురంగరావుగారిగృహమందు హిందుస్థానసేవకాటక యొక్క నియమావళి అంగీకారము, అధికారవర్గముయొక్క ఎన్నిక ఈ విషయము సుమారుసభ సమావేశము జరుపబడి క్రింది విషయములు తీర్మానించబడెను.

ఈమహాజనసభ శ్రీయుత, అంతు రాంచంద్రరావుగారి ఆధిపత్యములో జరిగినది.

నియమావళిసర్వసమ్మతితో అంగీకరించబడెను.

ఈ క్రిందివిధముగా అధికారవర్గమును ఎన్నుకోబడెను.

అధ్యక్షులు శ్రీయుత గోపాల్ రావుబూర్గుపుకర్ ఉపాధ్యక్షులు అంతురాం చంద్రరావుగారు.

సంయుక్తకార్యదర్శులు పాండురంగ పి.వి. జోషి గారు భోజనరసింలుగారు.

సభ్యులు, పాటిలాలు బాగురేగారు, శంకర్ రావు బుర్గావుకర్ గారు, ఏడ్డంసత్యనారాయణగారు, గొళ్ళాల వెంటయ్యగారు, నీలకంఠరావుయ్యగారు,బత్తుల వెంకటస్వామిగారు,పాలకజనార్దంగారు, వి, రంగయ్యముదిరాజుగారు కృష్ణమాచారిపేర్ నాయకుగారు, కాముసెట్టి నరసింలుగారు. రాత్రి ౧౧గంటలకు సభ ముగించబడెను.

వేములవాడ జాగీరులో యిబ్బందులు

యీగ్రామపు జాగీర్దార్లు వేవారెంతుంది హర్రాశాలపట్టి హర్రాలో కట్టేవారు ఏర్పాటుచేసిన నిబంధనలు వ్యతిరేకముగా ప్రవర్తించి బీదలకు చాలాకష్టములు కలుగజేయుచున్నారు అన్నపూజ, ఆకులపూజ,సేవలు, తోరెంబాల చో పుబడ్లపుల్లర మొదలగు మహాసూలుజున్నవి. రేట్లమొత్తం యెంతనిర్ణయించినది ప్రకటించుటలేదు. యిట్టిదిక్కనుపెట్టిన దేవస్థానమునందరపుండవలసియున్నవి.

తాలూక్కగామం తిప్పాపురంలో తిరిగ బండ్లకుకూడా బండికొక్కంటికి అర్ధరూపాయి చొప్పున పెంచి వసూలుచేస్తున్నారు. యిట్టి అధికారం వారికిపున్నదా?

హర్రాశావారుకు ౧౧,౧౫ కొన్ని హిస్సెదార్లువుండి గంటకుబారుచొప్పు ఆ వారివారి యిష్టప్రకారం అలాంటివి వసూల్ జేస్తుంటారు.

దీనివిషయమై సర్కారువారు తగిన ఏర్పాటులు చేసి బీదజనుల యిబ్బందులు తొలగించగలందులకు మనవిచేసుకొనుచున్నాను.

[illegible] వేములవాడ పురనివాసి.

గద్వాలవార్తలు

[స్వ. వి.]   గద్వాల ౹౧౦

కలరా

గద్వాలలో కలరావ్యాపించినది. ఒక్కవారములో ౫౦ మందికి తగిలినది. ౧౦మంది చనిపోయినారు. పైగా తగిలినమనిషి 3 గంటలలోనే మరణించుచున్నాడు. జనులందరు భయోత్పాతములో నున్నారు. వేలమందికి టీకాలు యిచ్చినాకాని కలరాతగ్గలేదు. నిన్న ఆదివారమునాడు ౮ గురికి తగిలినది ఒకడు చచ్చిపోయినాడు.

కార్తీక సంభావన

ఇంత కలరావుండినప్పటికీ కార్తీక సంభావన జరిగినది. నూర్లకొలది బ్రాహ్మణులు వచ్చినారు, శ్రీ మహారాణిగారు, రాజవారులు రాలేదుకాని, దివాన్ బహద్దూరు అరవముదు అయ్యంగారువచ్చి సంభావన పంచిపెట్టినారు.

జొన్నల గడబిడ

ఇక్కడ మళ్లీ జొన్నలుఅయిపోయినవి. గడబిడ యెక్కువైనది. కార్పొరేషన్‌వారు సప్లయి ఇంకనుచేయలేదు. యీవిధముగా యెంతవరకు కష్టము అనుభవించవలయునో తెలియదు,

—

జనగామ

(ఒ. వి.)   గూడూరు ౧౧౹౨౫౩ఫ

భారతీయపఠనాలయము అను పేరుతో గూడూరు గ్రామము తా॥జనగామలో నెల రోజుల క్రిందట అక్కడియువకుల ప్రోత్సాహముచే స్థాపింపబడినది. తర్వాత చ౹౨పక్ష౧౩౫౩ తేది రాత్రి పఠనాలయములో కార్యవర్గమువారు సమావేశమై పఠనాలయ అంచనాపై చర్చించుచుండగా స్థానిక పోలీసుపటేలుగారు మత్తుసేవించిన హాలతులో వుండి పఠనాలయ కార్యకర్త కె. జగన్నాథరెడ్డిగారితో అనవసర వాదవివాదములు చేసినందున పని జరుగలేదు.

—

రైతులు సర్కారువారికి ధాన్యమును, పట్వారీల అందాజా

చందుపట్ల ౧౧—౨ ౧౩౫౩ ఫ.

నేడు చ౧౧—౨—౫౩ఫసలీ తేదిన మా గ్రామం పట్వారిగారగు నూకల కేశయ్యగారు, ధాన్యం వసూలుతక్తాలు తయ్యారుచేస్తూవున్నానని చెప్పినారు. రైతులకు తెలుపనిచేతనక్కి జేసియకరాలునికరంకాక పూర్వమే తక్తాలుతయ్యారుజేసితె ఎట్లా? అనిఅడిగినాను దానికివారు ఇదివరకే హస్తుమాహితనక్కిల్లోనే అందజా యకరాలు ఏర్పాటుచేసినాముఅని మామతాలజాలో వ్రాయబడియున్నవి అన్నారు. అయితే అందాజా యకరాల ప్రకారం ధాన్యం వసూలుజేయుటలో రైతులకు సర్కారుకుకూడా అత్యధిక నష్టము కలుగు సూచనలు కూడా యున్నవి.

అందాజా అనగా ఒకయకరం ఏక్కువతక్కువ కూడా యుండవచ్చును. వారివారికి పరస్పర వివాదములు కూడా యుండవచ్చును. దానినిబట్టి ఎక్కువతక్కువలు జేయుటలో పటువారిగారి అనుగ్రహముమీదనే ఆధారపడవలసి యుండునేమో. యీకరువుకాటకరోజులలో రైతులకు, సర్కారువారికి నష్టములుకలిగించు యిట్టికార్యలు న్యాయసమ్మతములు కావు. రైతుల ఎదురుగా కొల్పించి వారికిసంజాయించి ధాన్యము వసూలు జేయుటకుబదులు వారికి తెల్యకుండా తక్తాలు తయ్యారుజేసి సమయమునకు తెప్పితె అప్పటి సమయమున తిర్గికొల్చుకొని యకరాలు నికరంజేసుకొనుటకు అవకాశములేక రైతు ఇబ్బందులపాలు కావలసియుంటుంది కనుక సర్కారువారు దయగలవారలైతలాంటి అవకతవక లెక్కలు (పటేలు పట్వారీలు ఇచ్చినవి) నమ్మకపట్టక సరియగుయకరములునికరంజేసి ధాన్యము వసూలు జేయించుటకున్ను, యీక్లిష్టపరిస్థితిలో రైతులకు అనవసరము కష్టపెట్టకుండా చూచుటకు తగినకట్టుదిట్టములతో ఏర్పాట్లుజర్పుటకు సకాలయముగా మనవి జేసికొనుచున్నాము.

యిట్లు
ఒక రైతు.

—

ఎ ఆర్ పి

ప్రస్తుతము ఎ. ఆర్. పి. వారి రక్తనిధి ... రక్తదానములను స్వీకరించుటకు సిద్ధముగాయున్నది. ఆరోగ్యవంతులగువారు తమ రక్తమును ఒకపర్యాయము కంటె అధికముగాగూడ అప్పుడప్పుడు తమ క్షేమమునకు చెడుపులేకుండా దానము చేయవచ్చును. దానముచే ... క్షేమమునకు హానిలేదుగాని, ... పడుచున్నవారు గాయపడినవారు, ఇతర ఔషధములవల్లయు ... స్వస్థత నొందుట కుపయోగించును. ఇంతకంటె ... దానమున్నదా!

అభినవ పద్ధతులవల్ల, రక్తమును ... రెండు సంవత్సరములవరకు చెడిపోకుండా అనేకస్వరూపములలోను ... అత్యవసరసమయములలో ప్రాణరక్షణార్థము ఉపయోగించు ఏర్పాట్లు చేయబడినవి.

ఆరోగ్యవంతులగు స్త్రీ పురుషులు యెన్నండి తమ రక్తదానము చేయుటచే గొప్ప మానవసేవ చేసినవారగుదురు ... వారి రక్తము అతి జాగ్రత్తగా యుంచి అత్యావసరములలోనే ఉపయోగింపబడునని ధృవపరచుచున్నాము.

లె. కర్నల్. వాఘ్   హామీదుద్దీన్ అహమద్
యమ్.యమ్.యస్. డైరక్టర్, మెడికల్ అండ్ పబ్లిక హెల్తుడిపార్టుమెంటు.   ... కంట్రోలర్ ఎ.ఆర్.పి. మరియు ఆహారరేషనింగు

సూచన:-ఎ.ఆర్.పి.హాస్పిటల్, ... రక్తదానము ... ఏర్పాట్లు చేయబడినవి

ఒక మనవి

నిజాంరాష్ట్రమందు వరంగలు, నల్లగొండ, మహబూబునగరు, అత్రాఫ్‌బల్దా, మెదక్, నిజామాబాదు, కరీంనగరు, ఆదిలాబాదు అనునవి ఆంధ్ర జిల్లాలు. వేములవాడ, ధర్మపురి, మంథెనమున్నగునవి యిందులోనివే. ఈ దేశమున సుప్రసిద్ధకవులు, పండితులు, అధ్యయనపరులు పరిశోధకులు, సాహిత్యపరులగు రసజ్ఞులు మున్నగువా రెందరో గలరు. రాష్ట్రమునందెంతటి విజ్ఞులున్నను రాజధానినగరమునందు అట్టివారిని తలచి పిలచి ఆదరించువారున్నప్పుడుగదా వారియోగ్యతలు రాణించునది. రాజధానినగరమునందు ఇదివరలో అట్టి ప్రయత్నలు జరిగినకే పోకాని ఫలోన్ముఖముగా నడువచ్చినటుల కాన్పించదు. ఈ రాష్ట్రమందు గ్రామములలోనుండు విజ్ఞులను ఆదరించుటకు ప్రయత్నించినవారెవరు గలరా యని మా సంశయము. ఉన్నను ఎవరైన వ్యక్తి పరముగ జేసియుండురేమోగాని సంస్థలకట్టి జోక్యమున్నటుల తెలియదు. పండితులు ఎందరుకలరో ఎవరికేమి తెలియుననుటకు వీలుండదు. శ్రీసురవరమువారు ఎంతోకృషి జేసి నిజాంరాష్ట్రాంధ్రకవుల సంచికను ప్రకటించి ఆలోరతపడిచ్చినారు— దరిమిలా కూడ ఎందరోవిద్వాంసులుగ తయారైరి. వారి వివరములనుగూడ తెలిసికొని కొందరినైనను ఆహ్వానించి ఆదరించినవారు గలరా. వార్షికసభలు, వర్ధంతులు, జయంతులు, యింకెన్నో జరుగుచున్నవే అందుకై వారినిగురించి తలపెట్టువారైన గలరా. ఇందరిని విచారించకరేమి దూరమునమున్న వారిలో యిష్టమైనవారిని ఒకరిద్దరిని ఆహ్వానించి ఆదరించిన యావదాంధ్రరాష్ట్రములోని పండితులనుగాని లేక ఈరాష్ట్రమునందలి అందరిపండితులనుగాని ఆదరించినట్లగునా, ఆంధ్రదేశమునందు ఆంధ్రులకుస్థానములేక తమిళులకుప్రధానస్థానములొసంగినప్పుడు తమిళదేశమునందును, ఆంధ్రదేశమునందునుగూడ ఆంధ్రులకుసరియగుస్థానములభించలేదని ఎవరైన ఆందోళనజేసినవో తమిళులను ఆదరించవలెనని ప్రచారము చేసిన గారగునదా॰ అటులనే ఈరాష్ట్రమునందుగల పండితులు గతియే విచారించక, 'దూరపువారి కవరిలో బ్రహ్మరథమును కట్టుమన్నామని చెప్పునప్పుడు ఈరాష్ట్రమువారి (ముల్కీల) నభిమానించుమని ఎవరైన ప్రబోధము జేసిన అట్టివారు దూరమునుండి వచ్చినవారిని ఆదరించవలదనిభటులగునా. ఈ రాష్ట్రమందు ఇదివి ముల్కీలని వ్యవహరించుట పరిపాటయినందున ఈ విషయములో ఉద్యోగాముల కొరకు ముల్కీలయినవారు అ గ్ర హిం చ కూడను. అందరు ముల్కీలే, అందరు ఆంధ్రులే, అయినముల్కీలు అసలుముల్కీలను విచారించకూడదని ఎక్కడదన్నది. అటుల లేదేనియయిన ముల్కీలుగాని, అప్రైవాసిసంస్థలుగాని అనాథసిద్ధముగ ముల్కీలయినవారిని గూడ ఆదరించవలసియుండును. అట్లైనరయిన జేసియుండినచో సంతసమే. ఎవరోఇద్దరుముగ్గురులేక కొందరుకలిసియేదో లోకసంఘముగచేరి గుకుంగుసుగుంజం అనుసామెతనుబోలి (నేటిఅన్యోన్యస్తోత్ర సంఘములవలెగ) వారినిమిరువీరినివారు పొగడుకొనుచు తమలోతాము వ్యవహరించుకొనిన ప్రయోజనమేమి. అట్టిది లోకకల్యాణమగు కార్యముకాజాలదు.

అమధ్యసంగారెడ్డిలో మామిత్రులింటికిపండితులొకరు దయచేసిరి. వారిపేరు జ్ఞాపకములేదు. మాటలనుబట్టి వారు మంచిసాహిత్యపరులని గ్రహించితిమి,వారిమూలమున ఆప్రాంతములందలి పండితులవిషయమై కొంతవరకు తెలిసికొంటిమి. తామెవరును హైదరాబాదు సికిందరాబాదునందు జరుగుచుండుసభలకు దయచేసినటుల వినములేదనియే మని వారినడిగితిమి. "మావంటిగరీబుగాండ్లనెవరుచూస్తారండి, అక్కడమామాట ఎవరూ వినరు. అయింతఆంగ్రేజీవుంటేనేలేకుంటే పీకనాల కొలువుంటేనే, అనిఆయన గారనిరి. ఈ విధముగ నున్నది. ఈరాష్ట్రమందు గ్రామములలోని పండితుల పరిస్థితి.

నిజాంరాష్ట్ర ఆంధ్రసాహిత్య పరిషత్తువారు మాత్రము యీ విషయములో తగినశ్రద్ధను తీసికొనుచున్నారని వినుచున్నాము.

కాబట్టిరాజధానీ నగరమునందలి సంస్థలు రాష్ట్రమునందు గ్రామములలోగలకవులు, పండితులు మున్నగువారిని గుర్తించవలసినదిగ ప్రార్థన.

పుచ్చా వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి

ఆంధ్రమహాసభ ఏమిచేసిందా?

జీలకఱ్ఱకు సమాధానము

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ నియమావళిలోని ఆంధ్రశబ్ద నిర్వచనం అవిధంగాచేయడానికి గల కారణాలేవో దాంట్లో ఎంత విశాలత్వమున్నదో బోధపడని మల్లికార్జునరావుగారు ఆంధ్రమహాసభ నాయకులనుదూరాన్నబట్టటానికన్న ఆంధ్రోద్యమ చరిత్రకు ఆదిపొందిన మార్పులను తెలుసుకొనే శ్రమచేస్తే చాలాబాగుండేది.

రావుగారుదాసిన, వ్రాతనుబట్టిచూస్తే ఆంధ్రోద్యమం పొందిన పరిణామంతో వారికేమాత్రం పరిచయంలేదనుకోవలసివస్తుంది. వారికేమాత్రం పరిచయమున్నా కనీసం ఒక ౫-౬ఏండ్లపైనుండి "గోలకొండ"ను విధిగా చదివేవారైనా ఈవిధంగా వ్రాయబూనుకునేవారుకారేమో!

ఆంధ్రోద్యమం దానిప్రథమావస్థనుండి రాజకీయోద్యమంగామారి ప్రజాసామాన్యంలోనికిచొరనారంభించినది. అవసరమున్నదికనుక పైమార్పులు కాలానుగుణ్యంగా చేయబడినది. ఇతరులనుచూచి నేర్చుకొమ్మని ఉపదేశించే రావుగారికి బ్రిటిషిండియాలోని ఆంధ్రులపరిస్థితికూడా తెలియదేమోననటానికి విచారపడుచున్నాను. అక్కడజాతీయ రాజకీయోద్యమాన్ని నడపటానికి వేరేకాంగ్రెసు సంస్థ వున్నదికనుక ఆంధ్రంలో పండితులైనవారికే అక్కడి ఆంధ్రమహాసభ తనలోచేర్చుకొని పండితులు పెద్దలవరకే వుండిపోవచ్చును. కాని దురదృష్టవశాత్తు ఇక్కడిపరిస్థితులా అదృష్టానికినోచుకోలేదు కనుక జాతీయరాజకీయోద్యమ నిర్వాహకభారం ఇక్కడి ఆంధ్రమహాసభపైబడింది. ప్రజాసామాన్యఉద్యమం కావడినఉద్యమానికెన్ని తక్కువనిర్బంధాలుంచేలఅంతరించిందిరాజకీయంగా ముందుకు పోవాల్నంటే తెలుగుమాతృభాషకాని ప్రజలకయిన అవసరంకనుక తెలుగుదేశంలో కలవారినందరినీ మాఅంధ్రమహాసభ ఆంధ్రులుగాభావింగుతుంది వారందరినీఉద్యమములోచేర్చుకొని,ఆందరి లాభాలకొరకు పాటుపడుతుంది. "ఆంధ్ర" శబ్దం ఏమైనా కేవలం ప్రాంతాన్ని సూచించుతుంది. అనుభవంలో ఈనిర్వచనవల్ల ఉద్యమాభివృద్ధికే ఆటంకంకలగటంలేదని రావుగారుతెలుసుకొంటే ఉద్యమానికి శంకమాపాది.చే విపరీత వ్యాఖ్యానాలకు తావుండేదికాదు. రావుగారు తలచిన లోట్లన్నీ సరిచేయవలసినచే దానికొరకు వేరేసంస్థ అవసరం. ఆలోటు దశమాంధ్రమహాసభకర్పాటు ఏర్పడిన సారస్వతపరిషత్తుద్వారా తీరినది. ఇక ఏమైనా రావుగారివంటివారి సానుభవంతులు దాన్ని వ్యాపింపచేయుటకే కావలసింది, కాని ఆంధ్రమహాసభద్వారా ఆలోట్లు పూర్తికావాలని కాంగలదని అనుటపొరపాటు. ఇంత మహత్తరదాలోనిఆంధ్రులు రాజకీయాభివృద్ధికై అక్కడి స్థానిక ఉద్యమాలలో పాల్గొనటమే సక్రమం. మారిపోతున్న ఉద్యమకర్త్వం ఉద్దేశాలు తెలిసికోజాలక వేలకొలదిరూపాయిలభోజనాలకు రెక్కలు వ్యర్థపోతున్నవని ఆవేశపూర్వకమైన ఆక్షేపణ అనవసరం. ఉద్యమవ్యాప్తివల్ల కలిగిన ప్రబోధం మరియు ఫలితాలు నాయకులపరిశ్రమ, త్యాగాలన్నిటినీ ఒక్క కలంపోటుతో వెళ్ళగించివేసే సాహసమన్నమాట.

మహాసభచేసినపని రేమినిటో తెలుసుకోదలిస్తే కేంద్ర స్థాయిసంఘకార్యాలయానికి జిల్లాలకు ఉద్యమశాఖలున్న గ్రామాలకు వెళ్లి పరిశీలించితే తెలుస్తుంది. ప్రత్యక్షప్రమాణంగా తమవ్యాసం పడినపత్రికలోనేగల జిల్లేపల్లిగ్రామకమిటీ తీర్మానాలు వగైరా పరిశీలించురుగాక. ఈవిధంగాప్రతి గ్రామంలో రాజకీయ జాగ్రతి తమ అవసరాలను తెలుసుకొని తీర్చుకునేశక్తి కలిగించుటయే మహాసభోద్దేశం, ఇకముందు ఆంధ్రమహాసభపని పల్లెటూళ్ళలోనేవున్నది ప్రజాసామాన్యంలోనే కాని కావ్యాలపండితులతో కాదు. పట్టణాల్లో విద్యాలయాలను పెట్టి విద్యార్థులకు విద్యప్రదానం చేయుట వగైరాకాదని రావుగారు తెలుసుకొందురుగాక.

[ఒక ఆంధ్రుడు]

మున్నూరు కాపు యువక మండలి

స్వా.వి. హైద్రాబాదు తా౹౹ ౧౩౹౧౧౹౪౩.

శ్రీరాజా ప్రతాప్‌గిర్జీ కోఠియందు పగలు 3 గంటలకు పైమండలియొక్క సభ సమావేశము జరిగెను. అందులో ముఖ్యమైన విషయములపై చర్చలు జరిగినవి.

(౧) బాలబాలికలకు విద్యాలయములు స్థాపించుటకును ధనమువినియోగపరచుటకు యిదివరకే వాగ్దానములు చేసినవారినుండి వసూల్ చేయుటకు కార్యకర్తలను కోరనైనది.

(౨) ఆంకేలు మూలధనము వినియోగించుటకు ఒక ఉపసంఘము నియమించియుండిరి. వారినుండి నివేదిక కోరనైనది.

ఖమ్మంమెట్టు రోడ్డు బస్సుకండక్టరు దౌర్జన్యము

చందుపట్ల తా॥ సూర్యాపేట ద౧౨—౧౧—౪౮వ తారీఖున రాత్రి ౧౦ గంటలకు ఖమ్మంమెట్టు నుండివచ్చుబస్సులో నేనున్నూ మతినాతోనున్న తొమ్మిదిమంది మొత్తముపదిమందిజనము సూర్యాపేటకు ప్రయాణము చేయదలచి మోటారుబస్సు ఎక్కితిమి కొంతదూరమువెళ్లినతరువాత బస్సుకండక్టరు మావద్దనుండి ౧౦మందికిఅగు చార్జి ౭-అణాల చొ॥ మూడురూపాయిల పన్నెండు అణాలు వసూలు చేసెను. కాని టిక్కట్లు మాలో ఎవ్వరికి కూడాయివ్వలేదు. ఇక ముందుదోవలో ఇన్స్పెక్టరు తనిఖీ చేయుచుండగా [illegible] అప్పటికి మాత్రము టిక్కట్లు అనుగ్రహించలేదు. అంతేకాక పూర్తిగా సూర్యాపేటవరకు [illegible] కారణమడుగగా [illegible] టిక్కట్లుయివ్వలేదని [illegible] అని చెప్పుచుండెను.

[illegible]

ఇట్లు,
దేవులపల్లి కస్తూరి, రంగరావు.
చందుపట్ల, తా॥ సూర్యాపేట,

అలంపూరు వార్తలు

స్వవి. ౧౨—౧౧—౪౮

చెరుసెనగధర పెరుగుటచే మాతాలూకాలో రైతులు ౩పాళ్ళుబుడ్డలు— పొగాకు—పత్తి—నీలితో భూములునింపిరి. మిగిలిన ఒక్క—పాల్లలో జొన్నలు కొఱలు గోధుమలు సెనగలు కంపులు మొదలగు ధాన్యముచేసినారు. అందులో సకాలములో వర్షము లేకను, పైరులోనేమందు విపరీతవర్షము పడుట చేతను ఖరీఫ్ పైరుకు చాలానష్టముకల్గినది. రైతుల మొగములు వ్రేలవేసికూర్చొనివుండగా ప్రభుత్వాజ్ఞ వచ్చిపడినది. అలంపూరుతాలూకానుండి ౧౦౦౦ పల్లాలకొఱలు వసూలుచేయవలసిందని టకీమని గంటిపాలలో నసూళై రాయచూరు పంపబడెను.

ఈ వసూలుచేసిన ధాన్యానికి ఒక రకంగా సర్కారువారు ధరఏర్పాటుచేసి రైతులకు ప్రతిఫలము ఇవ్వమనిపంపినారు. ౧౬౦౦రూపాయిలు వచ్చినవి రైతులుకొంతఆశపడిరి. కాని దరిద్రుడు తలగడుగబోతే వడగండ్లవానకురిసిందన్నట్లు సరిగా ఆ రూపాయలు రైతులు తీసికోబోయేసరికి అలంపూరులో ఉరుసుషరీఫ్ వచ్చింది.

ఈ "ఉరుసుషరీఫ్"ను జయప్రదంచేయటానికి తదఖీనానులు పూనుకొని తహసీల్దారుసాబుతో చెప్పుకొన్నారు. వారూఅలో చిందినారు కొఱలకు ప్రతిఫలం రూపాయలు తీసుకోవడానికి వచ్చిన రైతులను తహసీల్దారు గారు చందా [illegible]

[illegible]

ఇట్టివానికి గ్రామప్రజలు [illegible] ప్రభుత్వమువారు ఉరుసుఉత్సవానికై కొఱలకుగాను రైతులకివ్వవలసిన రూపాయలు రసీదులపొందు పట్టుచేయవలెను.

నిజాంరాష్ట్ర శ్రీవైష్ణవసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము

౧౬డై ౧౯౪౮ [illegible] పగలు ౪గం॥ కు నాంపల్లి రాంప్రతాపుగారి ధర్మశాలలో పైసంఘ కార్యవర్గసమావేశము జరిగింపబడి ఈక్రిందితీర్మానము లేకగ్రీవముగా నామోదింపబడినవి.

పైసంఘ వార్షికోత్సవ మహాజనసభలో కార్యదర్శిగా నెన్నుకొనబడి పదవినంగీకరించిన శ్రీమాన్ పాచ్చారక శ్రీరామాచార్యులుగారు, గత సంవత్సరం కార్యదర్శిగారినుండి సంఘరికార్డు మధ్యవర్తిద్వారా ఒప్పగించుకొనుటకై కోరగా ఉపాధ్యక్షులవారి కొప్పగించబడెను. ఉపాధ్యక్షులనుండి చందాపట్టిక సభ్యత్వఫారములు మాత్రము తీసుకొనియు సంఘకార్యములనేమియు జరుపక ఉపాధ్యక్షులవారు కార్యవర్గసమావేశమునకై వ్రాసినలేఖకుసమాధానమొసగక మూడు మాసములుగడపిరి. తుదకు అధ్యక్షోపాధ్యక్షుల [illegible] సంఘసంయుక్త సహాయ కార్యదర్శులచే జరుపబడిన కార్యవర్గసమావేశమునకు ఆహ్వానింపబడినను వచ్చేయుక ఎట్టికారణమును తెలుపకుండుటచే వారిని కార్యదర్శిపదవి నుండి తొలగించి వేరొక కార్యదర్శిగారిని నియమించుటకై తీర్మానింపబడిన తీర్మానములు త్వరలో జరుగబోవు మహాజన సభాంగీకారము కై పంపబడుటకు నిశ్చయించబడినవి.

అవసరములగు సభలు, జీర్ణోద్ధారములు, వైష్ణవగ్రంథమాల యనునొక గ్రంథమాలను స్థాపించి, చిన్న పుస్తకములు ప్రకటించుట, మొదలగు పెక్కుతీర్మానములు [illegible]

వరంగల్ జిల్లా [illegible] "ఉపన్యాసరత్న" [illegible] కార్యదర్శిగా [illegible] సంఘకార్యములు జరుపుటకు అధికార మొసగబడినది.

కాండూరి సుదర్శనాచార్యులు
సంయుక్త కార్యదర్శి

ప్రకటన

నేను కీర్తిశేషులగు కొడకండ్ల నర్సయ్యగారి పెంపకంకొడుకును నాతండ్రి నన్ను మూడు సంవత్సరముల పిల్లవానిగానున్నప్పుడే తెచ్చిసాకెను. నాలుగు సం॥రంలన్నర యీడుకు నేను వచ్చువరకే నాతండ్రి మరణించెను. అప్పటి నుండి నాతల్లి కొడకండ్ల అచ్చమ్మగారు నన్ను కన్నకొడుకుమాదిరిగా పది సం॥రములు పెంచెను. నాచదువు నాలుగవయేట మశూచిఅయ్యి రెండు కన్నులు గ్రుడ్డివాయెను. అందునుబట్టి వ్యవసాయ వృత్తికి పనికిరానివానిగా నన్ను తలచి నాతల్లికి నాపై అసహ్యించుచువచ్చెను. అప్పటినుండి నాబాగోగులు కుటుంబపు మంచిచెడ్డలు విచారించక పొరుగూళ్ళ ప్రయాణాదులయందే కాలము గడుపుచుండెను. నాకన్నతండ్రి స్వగ్రామమందే వున్నందున వారి సాయముచే పెండ్లిచేసుకొంటిని. ఇప్పుడు నేను కుటుంబీకుడనైతిని. నాపెంపకం తండ్రి తాలూకు నగదురొక్కము నువర్ణరజితాదులు నాకుచెందనివ్వక యిప్పటికిని నాతల్లినన్ను శ్రమపెట్టుచున్నను స్థిరాస్తి యగు తరీ ఖుష్కీ నా స్వాధీనములో వుంచుకొనినదానితో జీవనోపాధి చేయుచున్నాను. ఇంక నన్ను బాధపెట్టుటకై నాతల్లి యీనాస్వాధీనభూమిని యితరులకు విక్రయించ తలచుచున్నట్లు నాకువినకడిఅయినది. కావున సర్వజనులకు యీప్రకటన మూలకముగా తెలియపరచుట యిదికదా నాతల్లిద్వారా ఎట్టి విక్రయ దస్తావేజులేక రహన్ హిబానామాలు చేయించుకున్నను చెల్లనేరవు. అట్టి దస్తావేజులు నాహక్కు అనుభవమును యేమాత్రమును బాధించజాలవు.

ఇట్లు
కొడకండ్ల వేంకట నర్సయ్య
వ. నర్సయ్య
సా॥ రాఘవపహాడు, తా॥ సూర్యాపేట
జి॥ నల్గొండ

ఆంధ్రగ్రంథాలయస్థితి

[illegible] ౧౩—౧౧—౪౮ [illegible]

ఈగ్రంథాలయము మొదటరక్తాక్షినామసంవత్సర కార్తీక బ॥ ౨ బుధవారంనాడు శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారి సహస్తముల స్థాపింపబడి శ్రీయుత నారాయణరావువకీలుగారి కార్యదర్శిత్వమున కొన్ని సంవత్సరములదాకా నడుపబడి కొన్ని అవాంతరములచేనామమాత్రావశిష్టమై జీర్ణించియుండ మరల నాలుగైదుసంవత్సరములక్రిందట శ్రీయుత నందగిరి వెంకట్రావుగారి ప్రోత్సాహమువల్ల వీరి సహాయకార్యదర్శిత్వమున పునరుద్ధరింపబడి రెండు సంవత్సరముల దాకా నిరాటంకముగా నడుపబడెను. రాజకీయఆందోళన సందర్భంలోకూడా మూయకుండా కొందరు యువకులు సహాయపడిరి.

విక్రమనామసంవత్సర ఫాల్గుణ బ॥ ౯ శుక్రవారమునాడు గ [illegible] స్థాపనసదస్యంలోఒకసవేశకమూడా కార్యదర్శి వెలిబుచ్చిరి. శేంఖుస్థాపన పూర్వము గ్రంథాలయస్థితి ఈక్రింది రీతిగానుండెను.

[౨౨]పత్రికలు వాటిలో ఆంధ్రము [౧౮] ఉర్దూ [౬] ఒకటిఇంగ్లీషు ఒకటిహిందీపత్రిక [౮౩] సభ్యులు సగటునరోజుపాఠకులు [౭౫]మంది వచ్చేవారు. గ్రంథములసంఖ్యతగ్గియున్నను, పుస్తకపాఠకులు కనీసమురోజు [౨] గురువరకుండెదరు. ప్రస్తుతపరిస్థితి [౫౬] సభ్యులు సగటునపాఠకులు [౩౦] మంది గ్రంథాలయమునకు వచ్చు మొత్తము పత్రికలు [౩] గ్రంథాలయ [illegible] [illegible] ఇమ్మచున్నారు.

[illegible]

ఆంధ్రబాలికాపాఠశాల

ఖమ్మంమెట్టు

(స్వ. వి.)

ఖమ్మం ఆంధ్రబాలికా పాఠశాల అధ్యక్షులు శ్రీయుత వేమగంటి [illegible] రావు వకీలుగారు ఇటీవల అకాలమరణమునుపొందుట సంస్థకు గొప్పలోటు ప్రాప్తించినది. భారమంతయు శ్రీయుత రాయిప్రోడి రంగయ్యగారిపైనపడినది. మొదటినుండి యీ శ్రీ రంగయ్యగారే హెచ్చుశ్రద్ధతో పాఠశాలకు చందాలు వసూలు చేయుచున్నారు. తమకు హెచ్చయిన బాధ్యతను గమనించి యెక్కువశ్రద్ధతో శ్రీరంగయ్యగారే కృషిసల్పుచున్నారు. తత్ఫలితముగా యిటీవల యీ విరాళములు వసూలుచేసిరి. శ్రీరం నరసింహంగారు [illegible] గోళ్ళ [illegible] గారు రూ౧౦లు, [illegible] స్వామిగారు రు౧౦లు, ఓరుగంటి లక్ష్మీనారాయణగారు రు౩లు, చౌడవరపుఅనంతరామయ్యగారు రు౧౦లు చౌడవరపు వెంకట్రామయ్యగారు రు౫లు బసువర్తి అప్పారావుగారి గృహప్రవేశమున రు ౧౦లు, ఆరవపల్లి జగన్నాథశ్రేష్టిగారు రు౧౫లు దయతో యిప్పించిరి.

[illegible] గ్రంథాలయముల [illegible]

గ్రంథాలయపాఠకుడు.

స్వతస్సిద్ధ శక్తిని కలిగించి మర్దించుటచే నూతనజీవితము నూతనశక్తి

హెచ్. రిజువినో

ఉపయోగించండి, ఆంధ్రమహాజనుల కే ప్రసాదించబడిన [illegible] బలవర్థకౌషధము, ఇది [illegible] దీర్ఘాయువును ప్రసాదించును [illegible] బలహీనతను [illegible] పక్షవాతములు, [illegible] సర్వరోగ్యములు [illegible] నివారింపబడును.

కమిషనుదారులకు,
సయ్యద్ అబ్దుల్ రజాక్ అండుకో,
హైద్రాబాదు వారివద్దనుకోరుడు

పొదుపు చేయాలంటే మీరు తప్పకుండా

గోల్కొండ సబ్బు

ఉపయోగించాలి. దీనితో స్నానము చేయండి, దీని గొప్పగుణము తెలుస్తుంది. ధర విషయమా! చాల చౌక. బట్టలుతుకుటకు కూడ దీనినే ఉపయోగించవచ్చు. దేశీపరిశ్రమను ప్రోత్సహించండి.

ది హైదరాబాదు సోప్ అండ్ ఆయిలు వర్క్సు లిమిటెడ్
సయీద్‌బాగ్, ముషీరాబాదు

వారకండి

"సింప్లెక్సు"

వస్తువులు
"చార్‌మినార్" బ్రాండు

అన్నిచోట్ల అమ్మబడును—
జీనెక్ డి.సి. లిస్‌డ్ ఆయిల్, [illegible] పాలిష్ పెయింట్లు, [illegible] మొదలగునవి.

సోల్ ఏజెంట్లు—
నేషనల్ ట్రేడింగ్ ఏజన్సీస్
61 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు
ఫోన్ నెం 1517

[BN Publicity]

వస్తుగుణప్రకాశిక

పేజీలు 1168 — వెల 5-0-0

ఆయుర్వేదవైద్యమునందు, ద్రవ్యగుణ [illegible] ఆంధ్రభాషలో [illegible] ఉత్పత్తిస్థానములు, [illegible] మతమునననుసరించి గుణములు [illegible] రు. 5—0—0 [illegible] రాజమండ్రి.

ఇంది మాకోరకు ప్రత్యేకంగాతయారు చేసిన బడిసిని!

[illegible]

[illegible] రు. 62
[illegible] రు. 71
[illegible] రు. 197
[illegible]
[illegible] రు. 304

వెస్టెండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి. కలకత్తా.

WEST END WATCH Co
BOMBAY CALCUTTA

చందా వివరాలు
సం॥రము చందా 6 హాలి రూపాయలు
ఆరు నెలలకు „ 3-10-0 „
బ్రిటిషిండియాలో సం॥ చందా ౬ కల్దారు
విడి ప్రతిక 0-1-౭
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Volu 18 — No54 | Published on every Monday and Thursday Hyderabad Dn | 22 11 1948

ధాన్యాగ్రహణ శాసనము

ఆం. మ. సభవారి అసమ్మతి

తేది 8-వ తారీఖు శుక్ర, శనివారములందు శ్రీ యుత కొండా వెంకటరంగారెడ్డి గారి అధ్యక్షతన, రైతుల నుండి బలాత్కారముగా ధాన్యము దీసికొను ప్రభుత్వస్కీముపై ఆలోచించుటకు ఆంధ్రమహాసభా కార్యకారిణీసభా సమావేశము జరిగెను. దానిలో (13)గ్గురు మందిసభ్యులు పాల్గొనిరి. కార్యకారిణీ సభ్యులే కాక వివిధ జిల్లాల కార్యకర్తలు కూడ పాల్గొనిరి. రెండు దినముల చర్చానంతరము ఈ దిగువతీర్మానము అంగీకరింపబడినది.

రైతులనుండి ధాన్యము తీసుకొను, ప్రభుత్వ స్కీమును ఈ కమిటీ అత్యంత శ్రద్ధతో పరిశీలించినది. నానాటికి క్షీణపరిస్థితులయందు, రోజురోజు అత్యంత భయంకర స్వరూపము దాల్చుచున్న ఆహారసమస్యను పరిష్కరించుటయందు ప్రభుత్వమునకు, ప్రజాసంస్థలకుగల బాధ్యతను దృష్టియందుంచుకొని, ప్రభుత్వ స్కీముయందలి మూల సిద్ధాంతములతో ఈ కమిటీ ఏకాభిప్రాయము ప్రకటించుచున్నది.

కాని ఈస్కీము ఎంతయో లోపభూయిష్టమై యున్నది. ఇదిసవరింపబడనిచో యిది గ్రామప్రజలు, ముఖ్యముగా రైతులకు అత్యంతకష్టదాయకముగా పరిణమించగలదని ఈ కమిటీ అభిప్రాయపడుచున్నది.

నేడు ఆహారసమస్యా పరిష్కారమున కవలంభింపబడు ఏస్కీము, ప్రజల యొక్కయు, ప్రజాసంస్థల యొక్కయు సహకారము లేనిది జయప్రదము కాజాలదని. ఇతర ప్రదేశముల అనుభవము తెలుపుచున్నది. బెంగాలు యందలి భయంకర పరిస్థితులు దీనిని వేనోళ్ళ చాటుచున్నవి, కాని ప్రభుత్వ స్కీముయందు అట్టి సహకారమున కవకాశ మొసగబడలేదు,

వివిధకారణముల వల్ల స్కీము ప్రకారము ధాన్యం నొసగజాలని రైతులను, ప్రదేశములను, మినహాయింపు జేయు అధికారము సదరునాజిం రసదుకు మాత్రమే యొసగబడియున్నది. 16 జిల్లాలతో గూడుకొని విశాలమగు ఈ రాష్ట్రమందు హైద్రాబాదు కేంద్రమునందుండు ఒక్కవ్యక్తికి మాత్రమే ఈ యధికారము నొసగుట ఒక హస్తముచే ఈ సౌకర్యమును రైతుల కొసగుచు, రెండో హస్తముచే దానిని లాగుకొనుట యగుచున్నది. కావున ఇట్టి సౌకర్యమును పొందుటకు అత్యంత సులభమైన మార్గము ఏర్పరచుట అత్యంతావసరమని ఈ కమిటీ యభిప్రాయపడుచున్నది.

స్కీమునందు ధాన్యము గైకొనునప్పుడే ధాన్యము యొక్క వెల నొసగు ఏర్పాటు జేయబడలేదు. రాష్ట్రీయులలందరు గొండితనముచే మొరలు పెట్టుచు, బాధపడుచున్న ఇప్పటి పరిస్థితులలో రైతులకు ధాన్యము యొక్క వెల లభించుటయందు నష్టము సంభవించే గాక; ఎంతయో ఆలస్యము ఇబ్బం[illegible] రైతు

ప్రభుత్వ స్కీము యొక్క నిస్పృహా జెందిన బండారములు పంపిణీ చుటయందు శ్రద్ధ జూపగలదు,

ఈ సంవత్సరము తెలంగాణాయందలి నల్లగొండ మహబూబునగరం, అత్రాపుబల్దా బాగాయతు జిల్లాలలో ఖరీప్ పంటలు అనావృష్టి అతివృష్టివల్ల గొప్పదెబ్బతిన్నవి. ఈ జిల్లాలలోని రైతులు ప్రస్తుతము ఖరీపు పంటల ధాన్యమును ఏవియు, ప్రభుత్వమునకీయ లేని పరిస్థితులందున్నారు

స్కీము ఘనాసపట సంచిక తదుపరి ప్రకటింపబడినది. బీదరైతులు పండిన పునాస ధాన్యమును, వారు తమ గృహ అవసరాలకును, పూర్వము నుండి బాకీపడియున్న ఋణబాధలకు గ్రామ సాంప్రదాయానుప్రకారము ఇదివరకే విక్రయించుకొన్నారు. కావున వారియొద్ద ధాన్యము లేదు.

తెలంగాణాలోని ఖుష్కీ భూములు సారహీనమైనవి. సామాన్యముగా ఖుష్కీ పంట నిక్కరి అసతృప్తికరముగా పండును. ప్రభుత్వస్కీము యందు ఖుష్కీ ఎకరమునకు నిర్ణయింపబడిన అర్ధమణుగు ధాన్యము నొసగుట రైతులకు భారముగానుండునని ఈ కమిటీ యభిప్రాయమైయున్నది.

పట్టేదార్లు, కౌలుదార్లు ప్రభుత్వమునకు ఎట్టి పరిస్థితులందు, ఎంతెంత భాగము నీయవలసిన బాధ్యతగలవారో ప్రభుత్వము స్కీముయందు నిర్ణయింపబడలేదు. ధాన్యమును సర్వావస్థలయందు సేద్యగాండ్రతో తీసికొనబడునటుల ఉత్తరువు చాటుచున్నది. కాని తెలంగాణా శాస్త్ర ఆచారప్రకారము నగదు కౌళ్ళపైనను కాక ధాన్యము బటాయిపైనను, ధాన్యము గుత్తాలపైనను, సేద్యముచేసి రైతులు భూస్వాములకు ధాన్యము పంపకమగు ఆచారమున్నది. ఈలాంటి పరిస్థితులలో రైతులే సంపూర్తిగా ధాన్యమును చెల్లించుటకు వీలుండదు,

స్కీము ప్రకారము రైతులనుండి తీసికొనిన ధాన్యము ప్రభుత్వ అవసరాలకు చాలకపోయిన పక్షమున అవసర ధాన్యమును ఎవరినుండి తీసుకొనునది స్పష్టపరచబడలేదు,

కావున ఈ కమిటీ స్కీముయందు ఈ క్రింది సవరణలను జేయుటకై ప్రభుత్వమును కోరుచున్నది-

1-పంటలు హస్తగతము కాని కారణమున, వ్యక్తులను, లేక ప్రదేశములను, మినహాయింపు జేయు అధికారము గ్రామ కమిటీలకు ఒసగబడవలయును-పటేలు పట్వారీలు ముగ్గురుతో బాటు గ్రామప్రజలనుండి నలుగురు కమిటీయందు చేర్చుకొనబడవలయును,

౨ ప్రతితాలూక, జిల్లాకేంద్రాలలో ప్రజాసంస్థల ప్రతినిధులు, అధికసంఖ్యాకులుగానుండు అధికార అనధికారుల[illegible]న కమిటీల

ఆంధ్రపాఠశాల వరంగల్

1-11-48 నాడు ఆంధ్రపాఠశాలలో శ్రీ ఆకారపు నరసింగంగారి అధ్యక్షతన స్కూలు కమిటీవారు సమావేశమై యీక్రింది తీర్మానములు కావించిరి.

స్కూలు ఆర్థికవ్యవస్థ చక్కపరచుటకై శ్రీ డాక్టరు టి. యస్. మూర్తిగారు 100 రూపాయల విరాళమును, ఆకారపు నర్సి గంగాయ వెలయ 1000 డాక్టరు రు 100 రు కోట బంఢ్లశేఖరం 100 రు ప్రతినెల ఇచ్చుట నంగీకరించినందులకు ధన్యవాదము లర్పింపనైనది.

ఈ సంవత్సరము షష్టిపూర్తి తరగతి తెరువబడినందున దానిని సర్కారువారిచే రికగ్నైజు చేయించుటకై శ్రీ వడ్డిరాజు రామేశ్వరరావు షాబా రామనాథ లక్ష్మినారాయణ ప్రభృతులకు అధికారమీయనైనది.

ముత్యాల అనంతరావు
కార్యదర్శి

—

సోల్జరు పొగరు

వాలనూరులోని సెషన్ జడ్జి పనిలోనున్న కృష్ణమూర్తి అనువారు రెండవక్లాసు రైలుపెట్టెలో ఎక్కబోవుచుండగా దానిలోనున్న ఒక సోల్జరు అతన్నికొట్టి గెటౌట్ అని కూసినాడు. జడ్జిగారు రైల్వే అధికారులతో లబలబ కొట్టుకొనగా సోల్జరు బహద్దరువారికి శిక్షగా రెండవక్లాసును తప్పించి మొదటిక్లాసు పెట్టెలో ఎక్కించిరి! అదీ న్యాయమంటే న్యాయం!!

—

నేర్పరచి, గ్రామ కమిటీల తప్పులను, రైతుల ఫిర్యాదులను. పరిష్కారము చేయు అధికారము నీయవలయును. మరియు ఈ కమిటీల పరిష్కారమువల్ల నష్టపడువారికి తాలూక్దారీతో గ్రానీ చేయు అధికారము నొసగవలయును.

3 ప్రభుత్వము ధాన్యమును కొనురేటును ప్రకటించి రైతుకునగదు పైకము ముందుగా ఇచ్చి ధాన్యమును గైకొనవలయును.

4 మహబూబునగరం, నల్లగొండ, అత్రాపుబల్దా, బాగాయతు జిల్లాలో ఈసారి ఖరీపు పంటలలో ధాన్యమును పొందు హక్కును మినహాయించవలయును.

5 ఇతర తెలంగాణా జిల్లాలలో కనీసము [15] యకరములకు తక్కువగా సేద్యము జేయు సేద్యగాండ్రను ఈ స్కీము నుండి మినహాయించవలయును.

6 తెలంగాణాలో ఖుష్కీ భూములకు యకరమునకు [20] సేర్లకు బదులు [10] సేర్లు మాత్రము ఈ స్కీము ప్రకారము వసూలు జేయవలయును,

7 భూస్వాముల భూములను, సేద్యగాండ్రు స్థానిక సాంప్రదాయాను సారముగల్లా బటాయి పద్ధతుల పైనను గాని లేక గల్లాగుత్తాల పద్ధతుల పైనను గాని సేద్యముచేసిన సందర్భమున నిర్ణీత ధాన్యమును, సంపూర్తిగా సేద్యగాండ్రతో నే వసూలు జేయుటకు బదులు భూస్వాములు మరియు, సేద్యగాండ్రతో, వారి వారి భాగముల దామాషా ప్రకారము ధాన్యమును తీసుకొనవలయును.

8 నిలువ ఉంచబడిన ధాన్యమును ప్రభుత్వావసరములకు తీసికొను అవసరము కలిగినచో ప్రథమమున సాహుకార్లవద్ద నిలువనుండి తీసికొనవలయును, అటుతరువాత భూస్వాముల తో తీసికొనునపుడు ఆసంవత్సరాంతము వరకు భూస్వాముల వ్యవసాయ అవసరాలకును వారి స్వంత అవసరాలకును కావలసిన ధాన్యమును వదిలి, ఎక్కువ యుండిన ధాన్యము నుమాత్రము తీసికొనవలయును, ఈ అవసరములను నిర్ణయించు అధికారము ఆయా గ్రామ కమిటీలకే నొసగవలయును.

—

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.